క్లుప్తంగా

వినాయక ఆలయం ప్రారంభం



వినాయక ఆలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు: మంత్రి సీదిరి అప్పలరాజు స్వగ్రామం దేవునల్తాడలో నూతనంగా సంపత్ వినాయక ఆలయాన్ని నిర్మించారు. దీన్ని సోమవారం మంత్రి ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠింప చేశారు. ఎంపీటీసీ సభ్యుడు ఎస్.వెంకన్న పాల్గొన్నారు.

మల్లేశం దొరకు డాక్టరేట్ ప్రదానం



డాక్టరేట్‌ను అందుకుంటున్న మల్లేశం దొర

వజ్రపుకొత్తూరు: నందిగాం మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన హనుమంతు మల్లేశం దొరకు ఆంధ్రా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, వైస్‌చాన్సలర్ పి.వి.జి.ప్రసాదరెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్‌ను అందుకున్నారు. ఎలక్ట్రికల్ విభాగం అధిపతి పి.మల్లికార్జునరావు పర్యవేక్షణలో మెథడ్ ఫర్ హైయర్ ఆర్డర్ అన్‌స్రైన్ సిస్టమ్స్ రిడక్షన్ యూజింగ్ ఎఫైన్ అర్థమెటిక్ అనే అంశంపై మల్లేశం దొర చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది.

స్నానఘాట్ ప్రారంభం

ఇచ్ఛాపురం రూరల్: పాయితారి పంచాయతీ సైదాలపుట్టుగలో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన స్నానఘాట్‌ను సర్పంచ్ లలితా ప్రియానాయక్ సోమవారం ప్రారంభించారు. పంచాయతీ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామన్నారు. మాజీ ఎంపీపీ కె.మోహనరావు, రాజారెడ్డి పాల్గొన్నారు.

వసతి గృహానికి ఫ్యాన్లు వితరణ

కాశీబుగ్గ: పలాస, మందసలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతిగృహాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ పలాస–కాశీబుగ్గ ప్రతినిధులు ఫ్యాన్లను వితరణ చేశారు. మాజీ ఎంపీ దివంగత కణితి విశ్వనాథం పేరున ఆయన కుమార్తె శారద, అల్లుడు రాజేష్ దేవరకొండలు 7,500 రూపాయల విలువైన ఫ్యాన్లను వార్డెన్ క్రిష్ణవేణికి సోమవారం అందజేశారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి తమ్మినాన మాధవరావు, కోశాధికారి నెమలిపురి అప్పారావు, కణితి హేమాచలం, కణితి ఉమాకుమారి, ఎల్.కొండలరావు ఉన్నారు.

విద్యుత్‌శాఖ ఈఈగా శంకర్‌రావు



శంకర్‌రావు

టెక్కలి: విద్యుత్ శాఖ టెక్కలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా జి.శంకర్‌రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఈఈగా పనిచేస్తున్న రాజశేఖర్ విశాఖపట్టణం బదిలీ అయ్యారు. కొత్తగా విధుల్లోకి చేరిన శంకర్‌రావును డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఎస్.శ్రీనివాసరావు, విష్ణుమూర్తి, ఇందిర, ఏఈలు ఈశ్వరరావు, ఎం.శివకుమార్, జేవీ రమణమూర్తి, బి.శ్రీనివాసరావు, కోటి, శ్రీనివాసరావు, కాంట్రాక్టర్ బి.శ్రీనివాస్ అభినందించారు.

పది మందికి కొత్త పింఛన్లు పంపిణీ

పలాస/కాశీబుగ్గ: బొడ్డపాడు పంచాయతీకి చెందిన పదిమందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి. సోమవారం సచివాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ తామాడ మధన్ లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. మాజీ సర్పంచ్ తామాడ త్రిలోచన, ఎంపీటీసీ సభ్యుడు మద్దిల పాపారావు, కార్యదర్శి మీనాకుమారి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జీడికి మద్దతు ధర కల్పించాలని వినతి

కాశీబుగ్గ: జీడి పిక్కలకు మద్దతు ధర ప్రకటించాలని ప్రజాసంఘాలు, రైతులు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్పందనలో జేసీకి సోమవారం వినతిపత్రం అందజేశారు. 80 కేజీల జీడి బస్తాకు రూ.16 వేలు మద్దతు ధర ప్రకటించాలని, ఆర్‌బీకేల ద్వారా పిక్కలను కొనుగోలు చేయాలని, జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులను కలిసిన వారిలో జీడి రైతు సంఘ జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్, ఏపీ రైతుకూలి సంఘ జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, సీఐటీయూ నాయకుడు పి.తేజేశ్వరరావు ఉన్నారు.

వైద్య శిబిరాలను విజయవంతం చేయండి

నందిగాం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలు విజయవంతం అయ్యేలా చూడాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణపై ఎంపీడీఓ శివప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సచివాలయ, ఐసీడీఎస్ సిబ్బంది, వలంటీర్లు సమన్వయంతో పనిచేసి 15 రోజులు మండలంలో సర్వే చేపట్టి జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పించాలని సూచించారు. తహసీల్దారు పద్మావతి, ఎంఈఓ జి.నర్సింహులు, ఐసీడీఎస్ సీడీపీఓ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

ఇ'బందు'ల్లేవు!



కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గను కలిపే కేటీరోడ్డులో జనసంచారం, వాహనాల సందడి



వజ్రపుకొత్తూరు రూరల్: మండల కేంద్రమైన వజ్రపుకొత్తూరులో యథావిధిగా తెరుచుకున్న షాపులు



టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో యాథావిధిగా ప్రయాణికుల రాకపోకలు

స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును సీఐడీ పోలీసులు అరెస్టు చేయడం, ఏసీబీ కోర్టు 14 రోజులు రిమాండ్ విధించడాన్ని నిరసిస్తూ టీడీపీ ఇచ్చిన బంద్ ఎక్కడా కనిపించలేదు. టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో సోమవారం అన్నికార్యకలాపాలు యథావిధిగా కొనసాగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలన్నీ పని చేశాయి. ఉదయం నుంచే ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, ఆటోలు, జీపులు, ఇతర వాహనాలన్నీ తిరగడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. టీడీపీ నాయకులకు చెందిన షాపులు కూడా తెరుచుకునే ఉన్నాయి. బంద్ పిలుపును ప్రజలు కనీసం పట్టించుకోలేదు.

సేవలన్నీ ఒకే చోట

- ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన మంత్రి అప్పలరాజు



మంత్రి అప్పలరాజుకు హారతిస్తున్న మహిళలు

వజ్రపుకొత్తూరు: మండలంలోని బెండి పంచాయతీలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరించారు. అనంతరం గ్రామంలో ఒకే చోట నిర్మించిన మూడు ప్రభుత్వ భవనాలను ఆయన ప్రారంభించారు. రూ.25 లక్షలతో గ్రామ సచివాలయం, రూ. 17.50 లక్షలతో వెల్‌నెస్ సెంటర్, రూ. 21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని నిర్మించగా.. వీటిని మంత్రి ప్రారంభించారు. రైతులు, ప్రజలు ఎక్కువ దూరం పోకుండా సేవలన్నీ ఒకే చోట అందించేదుకు అవకాశం ఏర్పడడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, ఎంపీడీవో ఈశ్వరమ్మ, తహసీల్దార్ బి.అప్పలస్వామి, పీఆర్ డీఈ జి.రవిబాబు, రామ్మోహన్ దొర (బుజ్జి), వైస్ ఎంపీపీ తమ్మినేని శ్రావణి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పి.గురయ్యనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశవరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, పలాస మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, పార్టీ మండల మహిళ కన్వీనర్ గంగెట్ల గున్నమ్మ, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమం

- వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- యలమంచిలిలో 'గడప గడకు మన ప్రభుత్వం'



నూకపేటలో సంక్షేమాన్ని వివరిస్తున్న దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: ప్రతిగడపకూ సంక్షేమ పథకాలను అందించడమే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. కోటబొమ్మాళి మండలం యలమంచిలి సచివాయం పరిధిలోని గురువెల్లిపేట, నూకపేట, ఉప్పరపేట గ్రామాల్లో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని తెలియజేయడంతోపాటు నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి కరపత్రాలు అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వాణి కుమారె హైందవి కూడా సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు బాడన మురళి, సర్పంచ్‌లు కవిటి అమ్ములమ్మ, నూక సత్యరాజు, సుంకరి జనార్దన, ఎస్.కృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు హెచ్ గోవిందరావు, సత్యం, జేసీఎస్ ఇన్‌చార్జి నాగభూషరావు, కన్వీనర్లు బి.శ్రీనివాస్, నారాయణరావు ఉన్నారు.

అక్రమాల చంద్రబాబు

- కేంద్రమంత్రి కిల్లి కృపారాణి



మాట్లాడుతున్న కిల్లి కృపారాణి

టెక్కలి: చంద్రబాబు తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో చేసిన అక్రమాలు, అవినీతి కార్యకలాపాల మేనేజ్‌మెంట్ శకం ఎట్టకేలకు ముగిసిందని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లెక్కలేనన్ని అవినీతి కుంభకోణాలకు పాల్పడి తప్పించుకున్న ఆయన ఎట్టకేలకు సిట్ అధికారులకు ఆధారాలతో అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్లారన్నారు. టెక్కలిలో ఆమె విలేకరులతో సోమవారం మాట్లాడారు. ఏలేరు, స్టేషనరీ, ఇరిగేషన్, ఐఎంజీ భారత్, హైటెక్ సిటీ చుట్టూ ఉన్న భూముల కుంభకోణాలతో పాటు ఓటుకు నోటు కేసుల్లో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయినప్పటికీ తనకు అనుకూలంగా ఉన్న వ్యవస్థలను మేనేజ్‌మెంట్ చేసుకుంటూ తప్పించుకున్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో పూర్తి ఆధారాలను సేకరించి, విచారించిన తరువాతనే చంద్రబాబుకు రిమాండ్ విధించారని ఇందులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదన్నారు. చంద్రబాబుతో పాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మద్దతు మీడియా సంస్థలన్నీ స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి చేయలేదని చెప్పడం లేదని.. కేవలం టెక్నికల్ అంశాలను లేవనెత్తి చంద్రబాబును తప్పించాలనే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. దివంగత నందమూరి తారకరామారావును వెన్నుపోటు పొడిచి ఆ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసిన చంద్రబాబు ఈ రోజు కర్మఫలితం అనుభవిస్తున్నారన్నారు.

చంద్రబాబును జైలుకు పంపిన తరువాత న్యాయ వ్యవస్థపై ప్రజలకు పూర్తిస్థాయిలో నమ్మకం కలిగిందన్నారు. సీనియర్ నాయకులు డాక్టర్ కె.రామ్మోహన్‌రావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, ఎంపీటీసీ సభ్యుడు వి.శ్రీధర్‌రెడ్డి, నాయకులు టీబీజీ.గుప్తా, టి.కిరణ్, సిహెచ్.జీవన్, హరీష్, పి.రమేష్ ఉన్నారు.

తప్పు చేసిన చంద్రబాబుకు శిక్ష తప్పదు



మాట్లాడుతున్న పేరాడ తిలక్

నందిగాం: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో కోట్లాది రూపాయలు దోచుకొని తప్పు చేసిన చంద్రబాబుకు శిక్ష తప్పదని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో సోమవారం మాట్లాడారు. చట్టానికి అతీతుడననే భావనలో ఉన్న బాబుకు కోర్టు తీర్పుతో బొమ్మ కనబడి, భ్రమలన్నీ తొలగిపోయాయన్నారు. ఆయన పాలనలో చేసిన స్కాములన్నీ బయటకు రావడం ఖాయమన్నారు. ఆయన్ని కోర్టు రిమాండ్‌కు పంపిడంతో న్యాయం గెలిచినట్లు అయిందన్నారు.

'ఇన్నాళ్లూ చంద్రబాబు తప్పించుకున్నారు'



మాట్లాడుతున్న ఎంపీపీ బోర పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: వ్యవస్థలను మేనేజ్ చేస్తూ ఇప్పటివరకు చంద్రబాబు చట్టం నుంచి తప్పించుకువచ్చారని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. ఇచ్ఛాపురంలోని తన కార్యాలయంలో విలేకరులతో సోమవారం మాట్లాడారు. చంద్రబాబుకు నేరాలు కొత్తేమీ కాదన్నారు. స్కాములు చేయడం, స్కీములు పెట్టడంలో అందెవేసిన చెయ్యని వ్యాఖ్యానించారు. ఓటుకు నోటు, ఫైబర్ నెట్, అసైన్డ్ భూములు, అమరావతి ఇలా కుంభకోణాలు ఉన్నాయని అన్నారు. చంద్రబాబు అరెస్ట్ అయితే సొంత పుత్రుడు లోకేష్‌కు లేని ఆందోళన దత్తపుత్రుడు పవన్ కల్యాణ్‌కు ఎక్కువగా ఉందని ఎద్దేవా చేశారు. మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, సర్పంచ్‌లు పాతిర్ల రాజశేఖరరెడ్డి, కారంగి త్రినాథ్‌రెడ్డి, సంతోష్ మండలా, ఎంపీటీసీ సభ్యుడు మాసుపత్రి చక్రవర్తిరెడ్డి, ఆనంద్, జి.చిరంజీవి, లోపింటి దుర్యోధన ఉన్నారు.

సీఎం జగన్ పాలనలో అభివృద్ధి పరుగులు



ఆర్‌బీకే భవనం ప్రారంభంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ రామారావు

కంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పరుగులు పెడుతోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ముండ్ల గ్రామ సచివాలయం పరిధిలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని, కొల్లూరు గ్రామ సచివాలయం అదనపు భవనాన్ని, రైతుభరోసా కేంద్రం భవనాలను, మండల పరిషత్ నిధులతో నిర్మించిన పాఠశాల ప్రహరీని ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డిలతో కలిసి సోమవారం ప్రారంభించారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, పార్టీ నాయకుడు ఇప్పిలి క్రిష్ణారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, ముండ్ల సర్పంచ్ రామచంద్రప్రధాన్, పైల లక్ష్మీనారాయణ, కాంట్రాక్టర్ గేదెల భీమారావు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రోత్సాహం



నందిగాం: క్రీడలను ప్రారంభిస్తున్న శ్రీరామమూర్తి



టెక్కలి: ఎంపికైన త్రోబాల్, ఖోఖో జట్లు

నందిగాం: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో కురమాన బాలక్రిష్ణారావు, అంబోడి విష్ణు, విద్యా కమిటీ చైర్మన్ సనపల చిన్నారావు, వైఎస్ చైర్మన్ ప్రగడ ఖగేశ్వరరావు ఉన్నారు.

ఉల్లాసంగా క్రీడా ఎంపికలు..

టెక్కలి: ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం నిర్వహించిన క్రీడా ఎంపికలు ఉల్లాసంగా జరిగాయి. అండర్–14, 17 విభాగాల్లో త్రోబాల్, ఖోఖో పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేశారు. మండల విద్యా శాఖాధికారులు డి.తులసీరావు, డి.చిన్నారావు ఎంపికలను ప్రారంభించారు. బి.నారాయణరావు, కె.కె.రామిరెడ్డి, జగ్గమ్మ, రాజా, ఆదిశేషు, సూర్యాకాంతం, శ్యామలరావు, నీలకంఠేశ్వరరావు, అలివేలు, దివ్యవాణి, జగదీష్, రమేష్, నీలయ్య పర్యవేక్షించారు.

బీమా చేయించుకోండి

నందిగాం: సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు వైఎస్సార్‌సీపీ అందజేస్తున్న బీమా సదుపాయాన్ని ఈ నెల 15వ తేదీలోగా చేయించుకోవాలని జగనన్న సచివాలయ కన్వీనర్ల ఇన్‌చార్జ్ జడ్యాడ జయరాం సూచించారు. పెద్దతామరాపల్లి సచివాలయ పరిధిలోని కన్వీనర్లు, గృహసారథులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీటీసీ సభ్యుడు సైలాడ లావన్న, తమిరె బలరాం, తమిరె దేవేంద్ర, రట్టి నాగరాజు పాల్గొన్నారు.

అవినీతిపై ప్రజా విజయం

- ఇచ్ఛాపురం సమన్వయకర్త సాయిరాజ్



ఇచ్ఛాపురం: మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్

ఇచ్ఛాపురం: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును సీఐడీ పోలీసులు అరెస్టు చేయడం, ఏసీబీ కోర్టు 14 రోజులు రిమాండ్ విధించడాన్ని అవినీతిపై రాష్ట్ర ప్రజలు సాధించిన విజయంగా ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అభివర్ణించారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయం ఆవరలోని చైర్మన్ చాంబర్‌లో విలేకరులతో సోమవారం మాట్లాడారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు నీరు–చెట్టు, ఫైబర్‌గ్రిడ్, అమరావతి భూములు, అసైన్డ్ భూముల విషయంలో భారీ అవినీతి కుంభకోణాలు జరిగాయన్నారు. లక్షల కోట్ల రూపాయాలను దోచుకుంటూ చంద్రబాబు జీవితమంతా స్కాంల మయంగా మారిందన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్ పేరుతో యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. అధికారాన్ని అడ్డంగా పెట్టుకుని దోచుకో–దాచుకో–పంచుకో నినాదంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో కర్మ, కర్త, క్రియ చంద్రబాబే అని రుజువైందన్నారు. అడ్డగోలుగా ప్రజాధనాన్ని కొల్లగొట్టి సీమెన్స్ కంపెనీకి కూడా తెలియకుండా కంపెనీ ముసుగులో రూ.370 కోట్ల ప్రాజెక్టుని రూ.3,300 కోట్లకు పెంచేయడం చంద్రబాబుకే చెల్లిందన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ.. పాపం చేసేవాడు ఏదో ఒక రోజున శిక్ష అనుభవించక తప్పదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీ బోరపుష్ప, వైస్ చైర్మన్ ఉలాల భారతిదివ్య, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.మోహన్‌రావు, తులసీదాస్ ఉన్నారు.

అవినీతిపరులు చట్టం నుంచి తప్పించుకోలేరు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



కంచిలి: మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ రామారావు

కంచిలి: అవినీతికి పాల్పడిన వారు ఎవ్వరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పరియా విజయ అన్నారు. కొల్లూరు సచివాలయంలో సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్ కుంభకోణంలో చంద్రబాబుదే ప్రధానపాత్రని ఆరోపించారు. ఆయన్ని సీఐడీ అధికారులు అరెస్టు చేయడం, సీబీఐ కోర్టు 14 రోజులు రిమాండ్ విధించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. చంద్రబాబుకు ఐటీ శాఖ నుంచి నోటీసులు వచ్చినప్పుడు జనసేన నాయకుడు పవన్ కల్యాణ్ స్పందించలేదన్నారు. ఇప్పుడు అవినీతి కేసులో అరెస్టు చేసినప్పుడు మాత్రం స్పందించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ.. చంద్రబాబు అవినీతి కేసు విషయంలో ఆధారాలు అన్నీ పరిశీలించిన కోర్టు 14 రోజులు రిమాండు విధించిందన్నారు. చట్టం దాని పని అది చేసుకుపోయిందన్నారు. స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు ఉన్నారు.

అచ్చెన్నకు భయం పట్టుకుంది

- టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి



టెక్కలి: సమావేశంలో మాట్లాడుతున్న దువ్వాడ వాణి

టెక్కలి: ఒక వైపు అమరాతి రాజధాని కుంభకోణం.. మరో వైపు స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో సిట్ అధికారులకు ఆధారాలతో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు జైలుకు వెళ్లడంతో ఆయన అవినీతిలో భాగస్వామ్యుడైన అచ్చెన్నాయుడుకు భయం పట్టుకుందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి ధ్వజమెత్తారు. టెక్కలిలో ఆమె విలేకరులతో మాట్లాడారు. తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఎక్కడైనా తప్పు నిరూపిస్తే పీక కోసుకుంటానని అచ్చెన్నాయుడు ఊగిపోతున్నారని, ఈఎస్‌ఐ కుంభకోణంలో అడ్డంగా దొరికిపోయి బెయిల్‌పై తిరుగుతున్న ఆయనకు పీక కోసుకునే సమయం దగ్గర పడిందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు జైలుకు వెళ్లిన నేపథ్యంలో టీడీపీ ఇచ్చిన బంద్ పిలుపును ప్రజలు కనీసం పట్టించుకోలేదన్నారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ చేసిన ఓవరాక్షన్‌తో ఇరువురి మధ్య ఉన్న ప్యాకేజీ బంధం బహిర్గతమైందన్నారు. ఎంపీపీ ఎ.సరోజినమ్మ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎస్.సత్యం, సర్పంచ్‌లు, నాయకులు జి.మోహన్‌రెడ్డి, ఎం.శంకర్, కె.కామేష్, ఎన్.కామేష్, బి.హరి, వై.మన్మథరావు, బి.భుజంగరావు, పి.శ్రీనివాస్, బి.ఉదయ్, బి.శ్రీను, బి.రాజేష్, ఎస్.మోహన్ పాల్గొన్నారు.

'చంద్రబాబుకు నేరాలు కొత్తకాదు'



మాట్లాడుతున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు నేరాలు చేయడం కొత్త కాదని.. జైలుకు వెళ్లడమే కొత్తని సోంపేట ఎంపీపీ నిమ్మన దాస్ అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో విలేకరులతో సోమవారం మాట్లాడారు. ఓటుకు నోటు, అసైన్డ్ భూముల ఆక్రమణ, ఫైబర్ నెట్, అమరావతి కుంభకోణాలకు చంద్రబాబు పాల్పడ్డారని ఆరోపించారు. ఇవన్నీ త్వరలో బయట పడుతాయన్నారు. టీడీపీ ఇచ్చిన బంద్‌కు ప్రజా స్పందన లేకపోవడాన్ని చూస్తే చంద్రబాబుపై ప్రజలకు ఉన్న నమ్మకం ఏపాటిదో తెలుస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టిన గతే టీడీపీకి పడుతుందన్నారు. ఎంఏసీ చైర్మన్ బతకల మోహనరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు పాడుగు కామేష్, బొమ్మిడి ధర్మారావు, నాయకులు నర్తు జోగారావు, మల్లా వెంకటరమణ, తోట ఢిల్లీరావు, తిరుపతి, పాండర లోకనాథం, పాండూరు హేమచంద్రరావు, కింతలి భీమా, తంగుడు సురేష్ ఉన్నారు.

గాంధీ విగ్రహానికి శుద్ధి



గాంధీ విగ్రహాన్ని శుద్ధి చేస్తున్న నాయకులు

కాశీబుగ్గ: కాశీబుగ్గలోని గాంధీ విగ్రహాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం శుద్ధి చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టీడీపీ నాయకులు గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు. వారు వెళ్లిపోయిన తరువాత వైఎస్సార్‌సీపీ నాయకులు గాంధీ విగ్రహానికి పసుపు, కుంకుమ నీరు, పాలుతో శుద్ధి చేసి పూలమాలలు వేశారు. మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు మాట్లాడుతూ.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన అవినీతి కుంభకోణాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయన్నారు. తవ్వేకొలది అనేక అవినీతి బాగోతాలు బయటకు వస్తాయన్నారు. వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, ఎంపీపీ డొక్కరి దానయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల వెంకటరావు, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీ శంకర్, దువ్వాడ మధు, బడగల బల్లయ్య, చింతాడ మాధవరావు, పోతనపల్లి హరిప్రసాద్, జినగ సీతారాం, దువ్వాడ రవి, మచ్చ ధనరాజు, పిచ్చుకల అజయ్, అగ్గున సూరి, బృందావన్ పాల్గొన్నారు.

చట్టం దృష్టిలో అందరూ సమానమే



మాట్లాడుతున్న కడియాల ప్రకాష్

కవిటి: స్కిల్ డెవలప్ స్కాంలో రూ.371 కోట్ల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన చంద్రబాబు చేసిన ఆర్థిక నేరం క్షమించరానిదని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అన్నారు. కవిటిలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే వారి విషయంలో చట్టం దృష్టిలో అందరూ సమానులే అన్నారు. వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ జల్లు యుగంధర్, పీఎం తిలక్, వై.నీలయ్య, వై.అశోక్, పి.చంద్రశేఖర్, కాయ భీమసేన్, పులకల శ్రీరాములు, దుద్ది సతీష్, నర్తు అశోక్, షణ్ముఖరావు ఉన్నారు.